


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

15 ఆదివారం నవంబర్ 2026 పేజీలు: 3

పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ సునీల్‌కు మళ్లీ శస్త్రచికిత్స: పరామర్శించిన నాయకులు



సూర్యాపేట, నవంబర్ 14, సత్యనిష్ఠ: గత ఏడాది నాగారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్‌కు కుడిచేయి హ్యూమరస్ ఎముక అతుక్కోకపోవడంతో 05-11-2026న కిమ్స్ హాస్పిటల్, కొంపల్లిలో డాక్టర్ హరి ప్రకాష్ ఆధ్వర్యంలో బోన్ గ్రాఫ్టింగ్ తో మళ్లీ శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం భగత్‌సింగ్ నగర్‌లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను 13-11-2026న పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో: చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ, మామిడి అంజన్న, బొల్లెద్దు వినయ్ మాల, కోడి వెంకటయ్య మాదిగ, ఇరిగి నగేష్ మాదిగ, తదితరులు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి



- **ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి**
- **టీఎస్ యుటిఎఫ్ మహాసభల్లో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

హుజూర్‌నగర్, నవంబర్ 14 (సత్య నిష్ఠ) : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడంతో పాటు మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు సమాజంపై కూడా ఉందని మాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఆరవ మహాసభలు జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి టౌన్‌హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన అలుగుబెల్లి నర్సిరెడ్డి మహాసభలను ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతున్న నేపథ్యంలో పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థుల నమోదు పెంచేందుకు ఉపాధ్యాయులు, ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరుగుతున్న దృష్ట్యా అవసరమైన చోట కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయులకు బోధన కంటే బోధనేతర పనులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంపించడం, గూగుల్ షీట్లు నింపడం వంటి సాంకేతిక, పరిపాలనా పనులతో ఉపాధ్యాయుల సమయం వృథా అవుతోందని, దీనివల్ల తరగతి గదుల్లో బోధనకు ఆటంకం కలిగి విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సీహెచ్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి రెండో పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే ప్రకటించి, జూలై 2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన విద్యా సదస్సులో 'జాతీయ విద్యా విధానం-2020: గత ఆరేళ్ల అమలు పరిణామాలు' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్ ప్రసంగించారు. అలాగే చైతన్య సదస్సులో 'అమెరికా యుద్ధోన్మాదం - ప్రపంచ సంక్షోభం' అనే అంశంపై ప్రముఖ సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం ప్రసంగించారు. మహాసభల ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఏ. రాజశేఖర్ రెడ్డి, ఆహ్వాన సంఘం పతాకాన్ని అధ్యక్షులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని జి. వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని చెన్నా సైదులు ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎర్ర శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గేర నరసింహ, ఎఫ్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జాగటి యాకయ్య, నల్లగొండ-ఖమ్మం-వరంగల్ శాసనమండలి వామపక్షాల బలపరిచిన అభ్యర్థి కొల్లి సత్యనారాయణ, సూర్యాపేట టీఎన్జీవో జనరల్ సెక్రటరీ దున్నా శ్యామ్, తాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, టీఎస్పీవీ జిల్లా అధ్యక్షులు ఆర్. ధనమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఏ మంగ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే. అరుణ భారతి, జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య, మండల విద్యాధికారి సైదా నాయక్, జేవీవీ జిల్లా అధ్యక్షులు సైదులు, జిల్లా కార్యదర్శులు ఆర్. దామోదర్, జెట్టి కమల, నాగేశ్వరరావు, ఆడం, రమేష్, సాంబయ్య, శ్రీనివాసచారి, ఆడిట్ కమిటీ సభ్యులు చిక్కుళ్ల గోవింద్, వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల బాధ్యులు వీ. రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్. సైదులు, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, ప్రవంతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల గురించి వివరించిన డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ అధికారి



సత్య నిష్ఠ : తిరుమలగిరి సాగర్: తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కొంపెల్లి శివారులో దిలీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డిల వ్యవసాయ క్షేత్రంలో ఆరుతడి పంటల కింద మినుములు, కంది పంట వేయడం జరిగింది. ఈ క్షేత్రాన్ని డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఏడిఏ సరిత, ఏఈఓలు అరవింద్, నరేష్ పరిశీలించి ఏ రకం విత్తనాలు వేశారు, పంటకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ఇలాంటి రైతులు ముందుకు రావాలని, ఇలాంటి ఆరుతడి పంటల గురించి రైతులందరికీ తెలియజేయాలని అధికారులు సూచించారు.

సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



కొండమల్లేపల్లి, 14 నవంబర్ (సత్య నిష్ఠ): కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ అశోక్ స్వగృహంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దంపతులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సత్యనారాయణ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఆ కుటుంబంపై ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సిరాజ్ ఖాన్, ఉట్కూరి వేమన్ రెడ్డి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు కూటమి శ్రేణులు సిద్ధం కావాలి

- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



రంపచోడవరం.. సత్య నిష్ఠ

పోలవరం జిల్లా పంచాయతి ఎన్నికల్లో టీడీపీ బిజెపి జనసేన శ్రేణులు సమన్వ యంతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కోరారు ఆమె మాట్లడుతూ సర్పంచ్ ఎన్నికలు తొలి విధితలో రంపచోడవరం అడ్డతీగల రాజవొమ్మంగి గంగవరం దేవీపట్నం మొదటి విడత ఎన్నికలు నిర్వహించనున్నారు రెండో విడత మారేడుమిల్లి వై రామవరం గుర్తేడు చింతూరు కూనవరం విఆర్ పురం ఎటపాక ఎన్నికల్లో జరగనున్నట్లు తెలిపారు కూటమి పొత్తులో భాగంగా అభ్యర్థుల ఎంపిక చేపట్టి ఐక్యతతో ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు

చికెన్ సెంటర్ వాహనంలో నగదు చోరీ.. నిందితుడి అరెస్ట్

- రూ.5 వేల నగదు రికవరీ -- సీఐ చరమంద రాజు

సత్య నిష్ఠం ఆర్ సి హుజుర్నగర్: చికెన్ సెంటర్‌కు సంబంధించిన బొలెరో వాహనంలో ఉంచిన నగదు బ్యాగును చోరీ చేసిన వ్యక్తిని నేరేడుచర్ల పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.5 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు హుజూర్‌నగర్ సీఐ జి. చరమంద రాజు తెలిపారు. శనివారం పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లడుతూ ఈ నెల 13వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన



ధరావత్ సైదా, జానపాడు రోడ్డులోని గాంధీ చికెన్ సెంటర్ ఎదురుగా తనకు సంబంధించిన బొలెరో వాహనంలో రూ.7 వేల నగదు ఉన్న బ్యాగును ఉంచాడు. డ్రైవర్, సిబ్బంది కోళ్లను దించుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి వాహనం క్యాబిన్‌లో ఉన్న నగదు బ్యాగును చోరీ చేశాడు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నేరేడుచర్ల ఎస్ఐ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన చింతలచెరువు తిరుమయ్య (46), తండ్రి పిచ్చయ్య, ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. శుక్రవారం ఉదయం నిందితుడిని అతని గ్రామంలో అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి చోరీకి గురైన నగదులో రూ.5 వేల నగదును రికవరీ చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు

నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- కీతవారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం
- కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా

హుజూర్ నగర్, నవంబర్ 14 (సత్యనిష్ట) : నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి, వారి సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా అన్నారు. శనివారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గులు పోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



సహకారంతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్లు మంజూరు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండారు సైదులు, ఎస్.కె. సఫియా మీరా, బండారు అంజయ్య, లబ్ధిదారులు మెరిగా రేణుక, రేఖ సైదులు, కొమరాజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీయఫ్ సీనియర్ కార్యకర్త జమిలి పుల్లారావుకి నివాళ్ళు అర్పించిన యుటియఫ్ నాయకులు

విఆర్ పురం-సత్య నిష్ఠ

పోలవరం జిల్లా విఆర్ పురం మండలంలోని జిపిఎస్ టి డబ్ల్యూ దారపల్లిలో ఎస్జిటీ గా పనిచేస్తున్న జమిలి పుల్లారావు శుక్రవారం రాత్రి అశ్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు హుటా హుటీనా భద్రాచలం హాస్పిటల్ తీసుకుని వెళ్లగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారి జామున మరణించారు విషయం తెలుసుకున్న యూటీయఫ్ మండల కమిటీ స్పందించి, పుల్లారావు మేస్టారి పార్థివ దేహానికి యూ టీ యఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరావు యూటీయఫ్ సంఘం జెండా కప్పి నివాళ్ళు అర్పించారు. మండల అధ్యక్షులు కె. వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఎస్.



నాగేశ్వరావు మాట్లాడుతూ పుల్లారావు మాస్టారు ఉద్యోగం లో జాయిన్ అయిన దగ్గర నుండి చనిపోయేంత వరకు కూడా యూ. టీ. యఫ్ సంఘం లోనే సభ్యులుగా కానసాగారని తెలిపారు. సంఘం నిబంధనలకు కట్టుబడి ఉండి, క్రమశిక్షణతో తన విధులను నిర్వర్తించిన మంచి ఉపాధ్యాయుడని గుర్తు చేశారు. పుల్లారావు లాంటి మంచి కార్యకర్తను కోల్పోవడం బాధక రమన్నారు. వారి కుటుంబానికి సంఘం తరుపున ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. కన్నారావు, యూటీయఫ్ నాయకులు ఎం. బాబు, పి. రాజయ్య, లక్ష్మణ్, జగన్మోహన్, వెంకటేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బొరవాణిలో మధ్యలో రోడ్డు పనులు ఆపడం సరికాదు

- చట్ట ప్రకారం నోటీసు ఇచ్చి రోడ్డు క్లియర్ చేయాలి
- గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ ముప్పిడి మారయ్య



నార్కట్ పల్లి, నల్గొండ, నవంబర్ 11 (సత్యనిష్ట):బొరవాణి గ్రామంలో మధ్యలో రోడ్డు వర్క్ ఆపడం కరెక్ట్ కాదని గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ ముప్పిడి మారయ్య అన్నారు. రోడ్డు కాంట్రాక్టర్ గ్రామ ప్రజలకు కొట్లాట పెట్టడం సరి కాదన్నారు. రోడ్డు వర్క్ ప్రభుత్వ చట్టం ప్రకారం రోడ్డు సెంటర్ లో కొలత పెట్టి, లెక్క ప్రకారం అడ్డుగా ఉన్న ఇండ్లకు నోటీసు ఇచ్చి, చట్ట ప్రకారం కటింగ్ చేసి రోడ్డు వర్క్ చేయాలన్నారు. ఊరి ప్రజలకు నిప్పులో ఉప్పు చల్లిన విధంగా కొట్లాట పెట్టి, మధ్యలో రోడ్డు వర్క్ ఆపడం సరికాదని అన్నారు. అందుకే ప్రభుత్వ చట్టం ప్రకారం రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇండ్లకు ముందుగా నోటీసు ఇచ్చి, టైం ప్రకారం కటింగ్ చేసి రోడ్ క్లియర్ చేయవలసిందిగా కాంట్రాక్టర్ కు మనవి చేస్తున్నానని తెలిపారు.

చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన సర్పంచ్ దున్నా శ్రీనివాస్

- బాలల దినోత్సవం సందర్భంగా బాల సభ
- లక్ష్యంతో చదవాలని బాలలకు సూచన



కోదాడ, నవంబర్ 14 (సత్యనిష్ఠ) : బాలల హక్కుల కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాల సభ నిర్వహించారు. బాలలు లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, వార్డెన్ లతీమూన్, వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాగియా రియాజ్, అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మ, శకుంతల, స్వర్ణ కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వివో లావణ్య, ఆశా కార్యకర్తలు సునీత, శ్రీ లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చాచా నెహ్రూ వేషధారణలో చిన్నారి చైత్రిక రెడ్డి ప్రత్యేక ఆకర్షణ

- బాలల దినోత్సవం సందర్భంగా అందరినీ అలరించిన చిన్నారి
- పిల్లల నవ్వుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది



నల్గొండ, నవంబర్ 14 (సత్య నిష్ఠ): హైదరాబాద్‌లోని నాంపల్లి గాంధీ భవన్‌లో గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన చాచా నెహ్రూ 137వ జయంతి వేడుకల్లో చిన్నారి యానాల చైత్రిక రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యానాల మణికుమార్ రెడ్డి, సిరి దంపతుల కుమార్తె, యానాల ప్రభాకర్ రెడ్డి, రాధికల మనవరాలైన చైత్రిక రెడ్డి చాచా నెహ్రూ వేషధారణలో అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారి ఇచ్చిన సందేశం – “ప్రతి చిన్నారికి ప్రేమ, విద్య, సమాన అవకాశాలు అందాలి. పిల్లల కలలను ప్రోత్సహించాలి. బాలలే భారతదేశ భవిష్యత్తు. చదువుకుంటూ, మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలి.” చిన్న వయసులోనే జాతీయ నాయకుల గొప్పతనాన్ని గుర్తిస్తూ, వారి ఆశయాలను తెలియజేసిన చైత్రికను కార్యక్రమానికి హాజరైన అతిథులు, నిర్వాహకులు అభినందించారు. పిల్లల కలలను సాకారం చేయడమే నిజమైన బాలల దినోత్సవం.

1150 మందికి చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, నవంబర్ 14 (సత్యనిష్ఠ): మండలానికి చెందిన 1150 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో మండలానికి చెందిన 1150 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. ప్రజల కష్టాలను గుర్తించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, అల్లంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రాయిజ్, మండల అధ్యక్షులు మరుపాకుల సురేష్ గౌడ్, దూదిపాలా వేణుధర్ రెడ్డి, లోకాసాని శ్రీధర్ రెడ్డి, కొర్రా రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే
- సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష



పి.ఏ పల్లి, నవంబర్ 14 (సత్యనిష్ఠ) : పి.ఏ పల్లి మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ కొట్టబోయిన వెంకటయ్య – వెంకటమ్మల కుమారుడు కోటేష్ – కోకిలల వివాహ వేడుకకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కలకాలం అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేర్మటి సతీష్ రెడ్డి, ఎమ్.ఏ సిరాజ్ ఖాన్, వంగాల ప్రతాప్ రెడ్డి, తేరా సత్యం రెడ్డి, వేరేబోయిన ఎల్లయ్య యాదవ్, పాల్వాయి వెంకట్ రెడ్డి, వడ్డి వడ్డగాని రామస్వామి, కిషన్ నాయక్, ఎర్ర కృష్ణ, వంగూరి వెంకటేశ్వర్లు, ముట్టయ్య, పాండు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రబీలో వరి నాట్లు వేయొద్దు ఆరుతడి పంటలు వేసుకోండి

- గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు



కోదాడ, నవంబర్ 14 (సత్యనిష్ఠ): ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఉన్నందున ఈ రబీలో ఊర చెరువు, బావులు, బోర్ల కింద వరి నాట్లు వేయవద్దని వాయిల సింగవరం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కోరారు. చెరువు నీరు తాగునీటికి, పశువులకు మాత్రమే వినియోగిస్తామన్నారు. రైతులు మినుములు, బొబ్బెర్లు వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని, పశుగ్రాసం పెంచే రైతులకు ఎకరానికి రూ.14,000 ఇస్తామని తెలిపారు. డిసెంబర్ 1 నుండి గ్రామంలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీని కలిసిన గుత్తా సుఖేందర్ రెడ్డి

- మర్యాదపూర్వక భేటీ
- పరస్పరం అభివాదం చేసుకున్న ఇరువురు నేతలు



హైదరాబాద్, నవంబర్ 14 (సత్యనిష్ఠ): హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ, నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గుత్తా సుఖేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు నేతలు పరస్పరం అభివాదం చేసుకున్నారు.

నల్లగొండలో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ బహిరంగ సభ

- ఈనెల 15న లక్ష మందితో భారీ సభ
- సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



కోదాడ, నవంబర్ 14 (సత్యనిష్ఠ): నల్లగొండలో ఈనెల 15న లక్ష మందితో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు ముసుకు వీరస్వామి, బొడ్డు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, బొడ్డు లక్ష్మీకాంత్, కొండూరు యాలాద్రి, బొడ్డు మహేష్, జమ్మి ఎల్లయ్య, బెల్లంకొండ లింగస్వామి, కాసా లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.